పచ్చ బంగారం ధరధగలు

రైతులకు సిరులు కురిపిస్తున్న పసుపు

- జిల్లాలో పూర్తయిన పసుపు సాగు
- పసుపు తవ్వకం పనులు మరూ
- దిగుబడులు ఆశాజనకం
- మార్కెట్‌లో క్వింటా ఎండు కొమ్ముల ధర రూ.15 వేలు పైమాటే
- ఒకప్పటి రోజులు మళ్లీ చూస్తున్నామంటున్న రైతులు



కొమ్ములను వేరుచేస్తున్న కూలీ

కంకిపాడు: వాణిజ్య పంటల్లో ప్రధానమైన పంటల్లో పసుపు ముఖ్యమైంది. పసుపు పంట కాలం పూర్తయింది. దీంతో రైతులు పసుపు దుంప తవ్వకం పనులు చేపట్టారు. దిగుబడులు నాణ్యంగా, మార్కెట్‌లో ధర ఆశాజనకంగానూ ఉంది. గత సీజన్‌లతో పోలిస్తే ధర హెచ్చుగా ఉండటంతో రైతులు సంబరపడుతున్నారు. దుంప తవ్వకాలు చేపట్టి, వండి, ఎండు కొమ్ములను మార్కెట్‌లోకి తరలిచేందుకు సమాయత్తం అవుతున్నారు.

కృష్ణాజిల్లాలో 2,763 హెక్టార్లలో సాగు

కృష్ణా జిల్లా వ్యాప్తంగా 2,763 హెక్టార్లలో ఈ సీజన్‌లో పసుపు సాగు జరిగింది. కడప, మైదుకూరు, ప్రగతి, సేలం, మొదలైన విత్తన రకాలను రైతులు సాగుకు వినియోగించారు. గతేడాది జూన్, జూలై నెలల్లో తొలకరి వర్షాలు కురిశాక పంట పొలాలు సాగుకు అనువుగా రెడీ అయ్యాక పసుపు విత్తనం నాటారు. ఫిబ్రవరి, మార్చితో పంట కాలం పూర్తయ్యింది. ఎకరాకు రైతులు రూ 1.50 లక్షలు వరకూ పెట్టుబడులు పెట్టారు. కౌలురైతులు కౌలు కింద రూ.30 వేలు, రూ.35 వేలు కౌలు ఒప్పందంతో సాగును చేపట్టారు. పంట చేతికి రావటంతో రైతులు పసుపు ఆకుతీత పూర్తి చేసి దుంప తవ్వకం పనుల్లో నిమగ్నమయ్యారు.

దిగుబడులు ఆశాజనకం..

జిల్లాలో ప్రధానంగా కంకిపాడు, పెనమలూరు, తోట్లవల్లూరు, లంక గ్రామాల్లో పసుపు దుంప తవ్వకం చేపట్టారు. ఎకరాకు సరాసరిన పచ్చి కొమ్ములు 60 పుట్లు (పుట్టు అంటే 225 కిలోలు), 65 పుట్ల వరకూ దిగుబడులు వస్తున్నాయి. తల్లి కొమ్ములు, చిల్లలు వేరుచేసి వేరువేరుగా రాశులు పోస్తున్నారు. సిద్ధం చేసిన కొమ్ములను వ్యవసాయ క్షేత్రాల్లోనే ప్రత్యేకంగా బాండీల్లో వండి కొమ్ములు ఎండబెడుతున్నారు. ఇప్పటికే పలు చోట్ల పసుపు వంటకాలు కూడా మొదలుపెట్టారు. ఎండు కొమ్ములు ఎకరాకు 12 పుట్ల నుంచి 13 పుట్ల వరకూ దిగుబడి లభిస్తుందని రైతులు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్‌లో తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి నీరు నిలిచి స్వల్పంగా దుంప పుచ్చు వచ్చినా తర్వాత వాతావరణం అనుకూలించటంతో దుంప ఊరి దిగుబడిలో మార్పు లేదని అంటున్నారు.



పసుపు కొమ్ములు ఏరుతున్న కూలీలు



పసుపు కొమ్ములు లోడింగ్

క్వింటా రూ. 15 వేలు పైమాటే..

ఈ సీజన్‌లో ఎండు కొమ్ములు క్వింటా రూ.15 వేలు పలుకుతోంది. ఈ రేటు మహానేత వైఎస్సార్ పాలనా సమయంలో రైతులకు దక్కింది. ఆ సీజన్‌లో రూ. 16 వేలు పైచిలుకు ధర పలికి రైతులకు లాభాలు పండాయి. ఈ సీజన్‌లోనూ ప్రస్తుతం క్వింటా రూ. 15 వేలుకు చేరింది. ఇంకా ధర పెరుగుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. కొమ్ములు వండించి ఎండబెట్టి త్వరితగతిన మార్కెట్‌కు తరలించే పనులను రైతులు చేపడుతున్నారు.

మంచి ధర పలుకుతోంది



ఈ ఏడాది పసుపు కొమ్ములు మంచి ధర పలుకుతోంది. ఆ రోజు వైఎస్సార్ హయాంలో వచ్చిన రేటు లభిస్తోంది. దిగుబడులు కూడా ఏ మాత్రం తగ్గలేదు. పచ్చిది 60 పుట్లుపైగా వస్తుంది. ఎండుది 13 పుట్లు తగ్గటం లేదు. నాణ్యంగా ఉంది. రేటు ఇంకా పెరుగుతుందనే నమ్మకం ఉంది. పసుపు రైతు మంచి లాభాలను చూస్తున్నాడు.

– దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రైతు, చలివేంద్రపాలెం

నాణ్యమైన దిగుబడులు



పసుపు పంట తవ్వకం పనులు చేపట్టారు. జిల్లాలో ఇప్పటికే 25 శాతం పైగా పొలాల్లో పసుపు తవ్వకాలు జరిగినట్లు ప్రాథమిక అంచనా. వంటకాలు పూర్తి చేసి కొమ్ములను ఎండబెడుతున్నారు. మరో వారంలో పనులు ఇంకా ఊపందుకుంటాయి. పంట దిగుబడులు నాణ్యతాయుతంగా ఉన్నాయి. మార్కెట్‌లో మంచి రేటు లభిస్తుంది. గ్రేడింగ్ చేయటం, వంట వండే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యతను కాపాడుకోవచ్చు.

– జె.జ్యోతి, జిల్లా ఉద్యానశాఖ అధికారి, కృష్ణాజిల్లా

క్లుప్తంగా

ముమ్మరంగా డ్రెయిన్ల పూడికతీత

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో బుధవారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో సమస్యాత్మకంగా మారిన డ్రెయిన్లను గుర్తించి పూడికతీత పనులు నిర్వహించారు. ప్రధాన గ్రామంలో బీఎంపీఎస్ రోడ్డు, బల్లెంవారి వీధి, పలు అంతర్గత రహదారుల్లోని డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టిని పూడిక తీశారు. అలాగే గ్రామంలోని పలు వీధుల్లోని చెత్తను పారిశుద్ధ్య సిబ్బందిచే తొలగింపజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మురుగునీరు సజావుగా పారుదల లేకపోవడంతో ఈ పూడికతీత పనులు నిర్వహిస్తున్నామన్నారు. పూడిక తీసిన చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలిస్తున్నట్లు తెలిపారు.

ఆస్తి పన్ను ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీకి ఆస్తి పన్ను బకాయి ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన బుధవారం వివరాలు తెలుపుతూ.. ప్రభుత్వ జీఓ 35 ప్రకారం పాత బకాయితో పాటు 2023–2024 సంవత్సరానికి చెందిన ఆస్తి పన్ను బకాయి ఈ నెల 31వ తేదీ లోపు ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. పన్నులు కట్టించుకోవటానికి సెలవు దినాల్లో కూడా సచివాలయాలు, మున్సిపాలిటీ కార్యాలయంలో కౌంటర్లు తెరిచి ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో గత మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బకాయి ఉన్న వారు వెంటనే ఆస్తి పన్ను చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ వెంకటేశ్వరరావు సూచించారు.

శ్రీలక్ష్మీతిరుపతమ్మ మండపానికి శంకుస్థాపన

గన్నవరం: స్థానిక పాతగన్నవరంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న మండపానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆలయ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం సుమారు రూ.40 లక్షలతో మండపం నిర్మిస్తున్నట్లు శ్రీధర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకటబాలవర్ధనరావు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కాసరనేని గోపాలరావు, పుర ప్రముఖులు మండవ ప్రభాకరరావు, అరవపల్లి బోస్, జాస్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్

పెనమలూరు: రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటానికి ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఏడీఈ ఎం.పూర్ణచంద్రరావు తెలిపారు. ఆయన పెదపులిపాకలో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫారాన్ని బుధవారం పరిశీలించి వివరాలు తెలిపారు. కానూరు సబ్ డివిజన్ పరిధిలో రైతులకు ఇప్పటికే 750కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేశామన్నారు. తాజాగా మరో 150 ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక్కో ట్రాన్స్‌ఫారం సామర్థ్యం 25 కేవీఏ ఉంటుందని, దీని ధర రూ.2లక్షలు ఉంటుందన్నారు. రూ.3 కోట్లతో 150 ట్రాన్స్‌ఫారాలు ఈ వేసవి నాటికి పెడతామన్నారు. భవిష్యత్తులో రైతులకు లోఓల్టేజీ సమస్య లేకుండా చేస్తామన్నారు. ఇక రైతులకు సమస్యలు ఉండవని చెప్పారు.

ఆభరణాల చోరీపై కేసు నమోదు

పెనమలూరు: బంగారు ఆభరణాలు చోరీ జరిగిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం వణుకూరు జగనన్న కాలనీకి చెందిన చేకూరి సాయిదీప్తి కొద్ది రోజుల క్రితం యనమలకుదురులోని ఓ కల్యాణ మండపంలో తన కుమార్తె ఫంక్షన్ చేసింది. ఆ సమయంలో బంగారు ఆభరణాలు దాదాపు 7 తులాల వస్తువులు గదిలో పెట్టి మర్చి పోయింది. కొద్ది సమయం తరువాత వచ్చి చూసుకునే సరికి గదిలో బంగారు ఆభరణాలు కనబడలేదు. గదిలో ఆ సమయంలో మేకప్ చేయటానికి వచ్చిన యువతి ఉందని, పోలీసులు విచారించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు సాయిదీప్తి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు

పెనమలూరు: తన కుమారుడు అదృశ్యమయ్యాడని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరు 100 అడుగుల రోడ్డులో కె.లావణ్య, భర్త నాగరాజు ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటోంది. ఆమె ఇళ్లల్లో పనులు చేస్తోంది. కాగా ఈ నెల 16వ తేదీన ఆమె కుమారుడు కె.సతీష్(15) ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో సతీష్ కోసం అన్ని ప్రాంతాల్లో వెతికినా అతని ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పెనమలూరు డివిజన్
90105 77706 (ఉయ్యూరు)
99122 20539 (పెనమలూరు)
90102 10382 (గన్నవరం)
Office mail : sakshiads@gmail.com

పేద ప్రజలతోనే జగనన్న

మంత్రి జోగి రమేష్



యనమలకుదురులో వృద్ధుడితో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

పెనమలూరు: జగనన్న పేదల పక్షాన ఉండి గడిచిన ఐదేళ్లలో సంక్షేమ పాలన అందించారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. ఆయన బుధవారం యనమలకుదురులో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. జగనన్న పాదయాత్రలో పేదల సమస్యలు స్వయంగా చూసి పరిష్కరానికి హామీ ఇచ్చారన్నారు. జగనన్న సీఎం అయిన తరువాత ప్రజా సమస్యలు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. నవరత్నాలతో పేదలకు సంక్షేమ పాలన అందించారన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్లను ఏర్పాటు చేసి పరిపాలన వికేంద్రీకరణ చేసి అవినీతి రహిత పాలన ప్రజలకు అందించారన్నారు. మరలా సంక్షేమ పాలన రావాలంటే జగనన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మోసగాళ్లతో జాగ్రత్త..

ఎన్నికల వేళ మోసగాళ్లు వస్తున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి జోగి రమేష్ సూచించారు. గతంలో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి 600 హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. మరలా ఇప్పుడు వచ్చి ప్రజలను మోసం చేయటానికి ఆచరణ యోగ్యం కాని హామీలు ఇస్తారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పెనమలూరులో టీడీపీకి డబ్బు ఉన్న అభ్యర్థి కోసం చంద్రబాబు యత్నిస్తున్నాడని, ప్రజల అండదండలతో పెనమలూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నినావత్ చిన్ని, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పి.రాఘవరావు, ఈడే చాముండేశ్వరి, రామినేని రమాదేవి, గుమ్మడి విజయ్‌కుమార్, నాయకులు మరీదు శ్రీనివాసరావు, కర్రా ఆదిశేషారావు, ఫజల్‌హక్, కోసూరి నరేష్, జక్కుల నిర్మల, నూర్జహాన్, సుజాత, వీరబాబు, అష్రఫ్, ఈడే గోపాలకృష్ణ, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మ నిలయం వార్షికోత్సవం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం వేలేరులోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అవాసీయ విద్యాలయ(అమ్మ నిలయం)లో పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమగ్రశిక్ష ప్రాజెక్టు అడిషనల్ కో ఆర్డినేటర్ కె.రాములు నాయక్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు, వీధి బాలలకు ఆశ్రయం కల్పించి, విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పాఠశాలలను నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. గత విద్యా సంవత్సరంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారులు రాంబాబు, నగేష్, రామకృష్ణ, ఎంఈఓలు శ్రీరామ్ బాలసింగ్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వెయ్యి రోజుల సంరక్షణతో తల్లీబిడ్డ ఆరోగ్యం



పునాదిపాడులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నామణి

కంకిపాడు: వెయ్యి రోజుల సంరక్షణ చర్యలతో తల్లీబిడ్డ ఆరోగ్యం సాధ్యమని కంకిపాడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నామణి అన్నారు. మండలంలోని పునాదిపాడు -1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడాపై అవగాహనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో సూపర్‌వైజర్ అన్నామణి మాట్లాడుతూ.. స్త్రీ గర్భం దాల్చిన నాటి నుంచి బిడ్డ పుట్టిన తరువాత రెండేళ్ల వరకూ కాలాన్ని వెయ్యి రోజుల సంరక్షణ కాలంగా పిలుస్తారన్నారు. ప్రసవ సంసిద్ధత, నవజాత శిశు ఆరోగ్య సంరక్షణ, శిశువు శారీరక, మానసిక ఎదుగుదల చాలా ముఖ్యమన్నారు. పౌష్టికాహారాన్ని తల్లీబిడ్డకు సమర్థంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.కల్యాణి, షేక్ మీరాబి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



గోసాలలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పెనమలూరు: తల్లులు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.శ్రీలత అన్నారు. పౌష్టికాహారం పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం గోసాల గ్రామం ఇస్లాంపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీలత మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తినటం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం ఎలా తయారు చేసుకోవాలో ఆమె వివరించారు. కార్యక్రమంలో తల్లులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సరఫరాకు మోటార్ల అందజేత



మోటార్లతో నీటిని విడుదల చేస్తున్న రైతులు

అంబాపురం(విజయవాడరూరల్): ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌నైజం. అందులో ఆరుకాలం కష్టపడి పంటలను పండించే రైతులను ఆదుకోవడం అంటే ఆయన ముందుంటారు. ఈ ఏడాది దాళ్వా సీజనులో వరి పండిస్తున్న అంబాపురం, పి.నైనవరం గ్రామాలకు చెందిన రైతులు దాదాపు 758 ఎకరాల్లో వరి పంట సాగుచేస్తున్నారు. వరి పొలాలు పిలక దశలో ఉండగా, ఆ పొలాలకు సాగు నీరు లేక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దిక్కుతోచని రైతులు ఇటీవల ఆ గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌ను కలిశారు. సహృదయంతో స్పందించిన వంశీమోహన్ వెంటనే తన సొంత నిధులతో ఆరు వంద హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్లను రైతులకు అందజేశారు. ఆ మోటార్లను గొల్లపూడి, జక్కంపూడి గ్రామాల సరిహద్దులో ఉన్న బుడమేరు నుంచి నీటిని పొలాలకు వినియోగించుకునే విధంగా మోటార్లు ఏర్పాటు చేశారు. నాయకులు నల్లమోతు చంద్రశేఖర్, తోడేటి బెంజిమెన్‌లు విద్యుత్‌శాఖ అధికారుల సహకారంతో బుధవారం తెల్లవారు జామున మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. దీంతో అంబాపురం, పి.నైనవరం గ్రామాలకు చెందిన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఫెడరల్ బ్యాంక్ ద్వారా మెరుగైన సేవలు



కానూరులో బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న నాగార్జున ఆస్పత్రి ఎండీ జగన్‌మోహన్‌రావు

పెనమలూరు: ఫెడరల్ బ్యాంక్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆ బ్యాంక్ రీజినల్ హెడ్ జయశేఖర్‌రెడ్డి అన్నారు. కానూరులో ఫెడరల్ బ్యాంకు శాఖ, ప్రాంతీయ కార్యాలయం, ఫెడరల్‌స్కిల్ అకాడమీని నాగార్జున ఆస్పత్రి ఎండీ కొడాలి జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. అన్ని రకాల రుణాలు తక్కువ వడ్డీకి ఇస్తామన్నారు. నైపుణ్య శిక్షణ, ఉపాధి అందించటానికి ఫెడరల్ స్కిల్ అకాడమీ ఉపయోగపడుతుందని తెలిపారు. విట్ వీసీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్, బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాలినివారియర్, జోనల్ హెడ్ దిలీప్, బ్యాంక్ మేనేజర్ కిరణ్ తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ సహాయంతో మందు పిచికారీ

నున్న(విజయవాడరూరల్): విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో తెల్లజొన్నకు కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు, బూజు,పేను బంక వంటి తెగుళ్లు ఆశించినట్టు గుర్తించామని ఏఓ బి.రంగనాథ్‌బాబు తెలిపారు. బుధవారం నున్న గ్రామంలో కొల్లి కోటిరెడ్డి అనే రైతుకు చెందిన పొలంలో పురుగు గుర్తించడంతో డ్రోన్ సహాయంతో నివారణ చర్యలు చేపట్టామన్నారు. సలహాలు, సూచనలకు రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



కానూరులో పూజలు చేస్తున్న మంత్రి జోగి రమేష్

పెనమలూరు: కానూరు గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మంగళవారం రాత్రి శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చేశారు. కల్యాణోత్సవం అనంతరం రాత్రి స్వామివార్లను గరుడ వాహనంపై గ్రామంలో గ్రామోత్సవం చేశారు. కాగా బుధవారం ఆలయంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాతలు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, అన్నే సుజాత ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం మధ్యాహ్నం భక్తులు 6 వేల మందికి మంత్రి జోగి రమేష్, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ దేవినేని అవినాష్ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో పార్టీ తాడిగడప నగర అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, పిడికిటి రామకోటేశ్వరరావు, ప్రముఖులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్



పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ పరిధి కానూరులో మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన బుధవారం కానూరు 1 సచివాలయానికి వెళ్లారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. సిబ్బంది కార్యాలయానికి సకాలంలో విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకావాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న పన్నుల బకాయిని కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పెనమలూరు: ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కానూరు వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర అన్నారు. తాడిగడపలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ఓటు హక్కుపై బుధవారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త ఓట్లు నమోదుకు ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చిందన్నారు. 18 ఏళ్లు నిండి ఓటు లేని వారు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

వాహనాల విస్తృత తనిఖీ

ఉయ్యూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అధికారులు బుధవారం ఉయ్యూరులో విస్తృత తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని కాటూరు రోడ్డులో ప్రత్యేకంగా వాహనాలను తనిఖీలు చేసి వివరాలు సేకరించారు. సీఐ హబీబ్‌బాషా, ఎస్ఐ గణేష్‌కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరరావుతో కూడిన బృందం తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ హబీబ్‌బాషా మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలన్నారు. కోడ్ ఉల్లంఘిస్తూ ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడ్డా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల్లో అనుమతులు లేకుండా నగదు, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయటం చట్టవిరుద్ధమన్నారు.

శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ



ఉయ్యూరు: మండలంలోని కడవకొల్లు శివారు వీరవల్లి మొఖాసాలో శ్రీ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో విజయ గణపతి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. రెండు రోజులుగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయంలో బుధవారం విజయ గణపతిని ప్రతిష్ఠించి, యజ్ఞహోమాలు జరిపించారు. తొలుత స్వామి వారికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం
యనమలకుదురు, పెనమలూరు మండలము, కృష్ణాజిల్లా. ఫోన్. 7386160555

సీల్డ్ టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలము, యనమలకుదురు గ్రామము నందు వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానమునకు ఈ క్రింద తెలిపిన వివిధ ఐటమ్‌లు ఒక సంవత్సర కాల పరిమితికి (1-5-2024 నుండి 31-3-2025 వరకు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్స్ ను కోరుచున్నది. టెండరుదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పాన్ కార్డు, టిన్ నెంబర్ మరియు GST కలిగిన కార్డు నకళ్ళను దేవస్థానం కార్యాలయమందు సమర్పించి ఈ దిగువ తెలిపిన టెండర్ ధరావత్తులను D.D రూపంలో చెల్లించి మరియు టెండర్ షెడ్యూళ్ళ కొరకు రూ.100/- నగదు చెల్లించి షెడ్యూళ్ళు పొందవలెను.

నెం	ఐటమ్ వివరములు	EMD ధరావత్తు రూ.	కాలపరిమితి
1	శ్రీ స్వామివార్లకు, శ్రీ అమ్మవార్లకు పటితరం పచుము సప్లయి చేయుటకుగాను	2,000/-	
2	ప్రతి రోజు, పండుగలకు శ్రీ స్వామివార్లకు, శ్రీ అమ్మవార్లకు గజమాలలు, పూలదండలు, పూలు సప్లయి చేయుటకుగాను	5,000/-	1-5-2024 నుండి 31-3-2025 వరకు
3	శ్రీ స్వామివార్లకు, శ్రీ అమ్మవార్లకు వస్త్రములు, చీరలు, జాకెట్ ముక్కలు, శేషవస్త్రములు సప్లయి చేయుటకుగాను	5,000/-	
4	దేవస్థానమునకు అవసరమైనప్పుడు సోమవారు, శివారు, ఆదివారు, పండుగ రోజులలో, కార్తీకమాసం నెల రోజులలో సెక్యూరిటీ సిబ్బందిని సప్లయి చేయుటకుగాను	5,000/-	
5	ప్రతి మాసశివరాత్రి అన్నప్రసాద వితరణకు, ఉచిత ప్రసాద వితరణకు సరుకులు, కూరగాయలు, గ్యాస్ బండలు సప్లయి చేయుటకుగాను	5,000/-	
6	ప్రతి నెల శ్రీ స్వామివారి గోశాలకు అవసరమగు దాణ సప్లయి చేయుటకుగాను	2,000/-	

ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయము నందు పని వేళలలో తెలుసుకోగలరు.
ది.20-3-2024, యనమలకుదురు — B. గంగాధరరావు, కార్యనిర్వహణాధికారి

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-II, డోర్ నెం.59-13-4, ఘంటసాల వారివీధి, గాయత్రి నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా.

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.05-04-2024

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (2002 చట్టంలోని 54) [illegible] వెబ్ సైట్ https://www.mstcecommerce.com ద్వారా [illegible]

రుణగ్రహీత(లు) పేరు: శ్రీ పర్వతరెడ్డి కిషోర్, తండ్రి: పి. గోపాలకృష్ణ,
డోర్ నెం. 19/14/1-191 [illegible] -520001.
హౌసింగ్ లోన్ అకౌంట్ నెంబర్లు: 37901389589, 37902173501
బకాయి మొత్తం: ది.29-08-2023 నాటికి రూ.44,84,083/- [illegible] ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా.
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ పర్వతరెడ్డి కిషోర్, తండ్రి: పి. గోపాలకృష్ణ
స్థిరాస్తి వివరము: [illegible] నెం.571, 768/1A1, [illegible] డోర్ నెం.15-08, శ్రీ సాయి [illegible] 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.408, [illegible] 1070 [illegible] 100 [illegible] 44.58 [illegible] 45.5 [illegible] శ్రీ పర్వతరెడ్డి కిషోర్, తండ్రి: పి. గోపాలకృష్ణ గారికి చెందిన [illegible] నెం.3783/2018, తేది:30-06-2018, [illegible] స్థలం హద్దులు: తూర్పు: [illegible] దక్షిణం: [illegible] పడమర: [illegible] ఉత్తరం: [illegible]
ఫ్లాట్ హద్దులు: తూర్పు: [illegible] దక్షిణం: [illegible] పడమర: [illegible] ఉత్తరం: [illegible]

రిజర్వు ధర: రూ.24,50,000/- | ధరావత్తు: రూ. 2,45,000/- | బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఈ-వేలం తేదీ & సమయం: 05-04-2024 మ॥ గం॥12.00 ల నుండి మ॥ గం॥ 1.00 గం॥ వరకు

[illegible] A/c No:37608378732, IFSC Code: SBIN0021017, Name of the Bank, SBI, RACPC-2, Gayatri Nagar, Vijayawada, NTR District [illegible] https://www.mstcecommerce.com [illegible] https://www.mstcecommerce.com [illegible]
[illegible] 033-22901004 [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi [illegible] మొబైల్ నెం.9490097543, ఫోన్: 0866-2400121, [illegible] 8897735065, ఇ-మెయిల్ ఐడి: agmracpc2.aovij@sbi.co.in మరియు [illegible] DRS Associates, మొబైల్ నెం:9014758586 [illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 20-03-2024
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd., One Town Branch, VJA వారి సలహాయిమేరకు [illegible] కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, [illegible] కొల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారి భార్య నాగ మంజూష గారు ది.31.01.2001 తేదీన [illegible] వెంకటేశ్వరరావు గారి కుమారుడు మధుసూదనరావు గారి వద్ద నుండి దస్తావేజు నెం. 209/2001 (యస్.ఆర్.ఓ., గన్నవరం) ద్వారా [illegible] Regd. Post with Ack Due ద్వారా [illegible] షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి [illegible] ఆర్.యస్. నెం. 474/3 [illegible] 692.00 [illegible]

T.V.N. VASUDEVA RAO, Advocate
Gudivadavari St., VIJAYAWADA.
Ph:9849431432